మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | బుధవారం | 03-12-2025 | సంపుటి : 14 | సంచిక :177 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Wednesday | 03-12-2025 | Volume :14 | Issue:177 | Pages:8 | Cost : 3

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బీజేపీ అభ్యర్థిగా సోనియా గాంధీ




**డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :**మనిషిని పోలిన మనుషులు ఉంటారు అంటారు. ఇక ఒకే పేరు పెట్టుకున్న వారు కూడా చాలా మందే ఉంటారు. మరోవైపు.. ఇంటి పేరు, వ్యక్తి పేరు కూడా మొత్తం సేమ్ ఉండేవారిని కూడా మనం చూసే ఉంటాం. అయితే కొన్నిసార్లు ఇలా ఇద్దరికీ ఒకే పేర్లు ఉండటం చాలా గందరగోళానికి దారి తీస్తూ ఉంటుంది. పైగా రాజకీయాల్లో పోటీ చేసే వారికి ఇలా ఒకే పేరు ఉంటే.. అటు పార్టీ వర్గాలు, ఇటు ఓటర్లు తీవ్ర గందరగోళానికి గురవుతారు. తాజాగా సోనియా గాంధీ పేరు కలిగిన ఓ మహిళ.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తుండటం.. కేరళ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. కేరళలోని ఇడుక్కి జిల్లా మున్నార్ నగర పంచాయతీ ఎన్నికల్లో ఒక ఆసక్తికరమైన రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పేరుతో ఉన్న మహిళ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆమె తండ్రి దివంగత దురైరాజ్.. నల్లతన్ని కల్లార్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడుగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో దురైరాజ్.. తన కుమార్తెకు సోనియా గాంధీ పేరు పెట్టారు. అయితే ఉన్నత చదువులు పూర్తి చేసిన తర్వాత.. ఈ సోనియా గాంధీ మాత్రం బీజేపీలో చురుకుగా ఉంటూ పంచాయతీ జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న సుభాష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది.

ఇక తన భర్త సుభాష్ ప్రోత్సాహంతో సోనియా గాంధీ తన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం బీజేపీ తరఫున కమలం గుర్తుపై నగర పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇక ఈ సోనియా గాంధీ వ్యవహారం.. అదే వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మంజుల రమేష్‌తో పాటు, హస్తం పార్టీ శ్రేణులు ఈ పరిణామంపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకే పేరు ఉండటం వలన ఓటర్లు గందరగోళానికి గురై.. ఓట్లు చీలిపోతాయేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం.. పంచాయతీ ఫలితాలను ప్రభావితం చేస్తుందేమోనని వారు భయపడుతున్నారు.

# కేసులు పెడితే భయపడేది లేదు




**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి..**

నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా



వివరించారు.

**ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్**

డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

**ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..**

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరిలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌పై ఫైర్..**

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళు తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

**డీసీసీలకు వార్నింగ్..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు.



**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :**కోనసీమకు దిష్టి తగిలింది.. రాష్ట్రం విడిపోవడానికి గోదావరి జిల్లాల పచ్చదనం కూడా కారణమన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కోనసీమ గురించి తెలంగాణ ఉద్యమం జరగలేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంపై అవగాహన లేకుండా మాట్లాడారంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే తెలంగాణ లో పవన్ కల్యాణ్ సినిమాలు ఆడవు.. రిలీజ్ కావు అంటూ మంత్రి కోమటిరెడ్డి తేల్చి చెప్పారు. అంతే కాకుండా.. కోమటిరెడ్డి మరికొన్ని కీలక కామెంట్లు కూడా చేశారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ఆదాయంతోనే ఆంధ్రాను అభివృద్ధి చేసుకున్నారన్నారు. వరంగల్, నిజామా బాద్‌లో కనీస సౌకర్యాలు కల్పించ కుండా ఆంధ్రానే డెవలప్ చేసుకున్నారన్నారు. నీళ్లవా టాల్లో అన్యాయ న్నీ గుర్తు చేశారు.ఇదిలాఉంటే.. ఇటీవల కోనసీమలో పర్యటించిన పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేశనపల్లిలో కొబ్బరి తోట లు తీవ్రంగా దెబ్బతినడం పట్ల ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంలోనే కోనసీమకు దిష్టి తగిలిందని.. రాష్ట్రం విడిపోవడానికి గోదావరి జిల్లాల పచ్చ దనం కూడా కారణ

2 లో

## రైజింగ్ గ్లోబల్ సదస్సుకు సీఎంలకు ఆహ్వానం




2 లో

## రాజ్‌భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్..




**డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :**కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. ముఖ్యంగా.. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక వైభవాన్ని తెలపడంతోపాటు.. నైతికమైనది అని గుర్తుచేసేలా.. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తోంది.. అంతేకాకుండా.. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హోదా కంటే సేవను ఎంచుకుంటోంది.. అనేలా.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. అందులో భాగంగా.. గవర్నర్‌ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను ఇకపై లోక్ భవన్‌గా పిలవనున్నారు.. 'ప్రజా సేవ' అనే ప్రభుత్వ

2 లో

## సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసి నట్టయింది.

**గులాబీ గూటి నుంచి..**

2 లో

## ప్రతీ పథకం ఈ జిల్లా నుంచే...



**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరా బాద్) :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సమావేశంతో సీఎం మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని స్పష్టం చేశారు. ఈ జిల్లాపై తమ ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని తెలియజేస్తూ.. ఖమ్మం జిల్లాను శ్రీరాముడి సాక్షిగా అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా పోషించిన చారిత్రక పాత్రను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1969 తెలంగాణ ఉద్యమానికి పునాదు లు పడ్డది పాల్వంచ నుంచేనని.. 60 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం నడవడాని కి ఈ ప్రాంతమే కారణమని రేవంత్ రెడ్డి వివరించారు.

60 ఏళ్ల కలను సాకారం

2 లో

## మంచి మనసు చాటుకున్న మాజీ సీఎం కేసీఆర్..



**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరవీరుడు, కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి పెద్ద దిక్కుగా నిలిచారు. కిష్టయ్య కుమార్తె పీజీ వైద్య విద్య పూర్తి చేయడానికి అవసరమైన రూ. 24 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఉద్యమ సమయంలో కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటానని కేసీఆర్ ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకుంటూ.. ఆ కుటుంబాన్ని ఇంటి పెద్దలా ఆదుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు కిష్టయ్య ప్రాణత్యాగం చేశారు. అప్పుడు చిన్నపిల్లలుగా ఉన్న కిష్టయ్య ఇద్దరు పిల్లల చదువు బాధ్యతను కేసీఆర్ స్వయంగా స్వీకరించారు. కిష్టయ్య కుమార్తెను ఆరో తరగతి నుంచే చదివిస్తూ వచ్చారు. ఆమె ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేయడంలో కూడా కేసీఆర్ గతంలో ఆర్థిక సాయం అందించారు. తాజాగా.. ఆమె పీజీ ఫీజు కోసం అవసరమైన మొత్తాన్ని అందించి.. ఉన్నత విద్యలోనూ తన సహకారాన్ని కొనసాగించారు. తల్లి పద్మావతి

2 లో

## మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు.

మంటూ పవన్ కల్యాణ్ పేర్కొ న్నారు.పవన్ చేసిన ఈ కామెంట్లకు వెంటనే నుంచి రియాక్షన్ వచ్చింది. ఇటు..నేతలూ తప్పుపట్టారు. పవన్ వ్యాఖ్య లపై జగదీష్‌రెడ్డి, అంబటి రాంబాబు కౌంటర్ ఇస్తూ.. ఇలా అనడం కరెక్ట్ కాదంటూ పేర్కొన్నారు.

## సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!

హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

## ప్రతీ పథకం ఈ జిల్లా నుంచే...

చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును.. కొత్తగా ఏర్పాటు చేయనున్న ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి పెట్టడం ద్వారా ఆయనకు తమ ప్రభుత్వం గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు. డా. మన్మోహన్ సింగ్ సాలన సంక్షోభం నుంచి సంక్షేమం వైపు సాగిందని కొనియాడారు. దేశంలో వ్యవసాయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీయే కారణమని.. నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ వంటి భారీ ప్రాజెక్టులు జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో కట్టినవేనని రేవంత్ రెడ్డి తెలిపారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం అయినా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని సీఎం తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ పంపిణీ వంటి ముఖ్యమైన కార్యక్రమాలను ఈ జిల్లా నుంచే మొదలుపెట్టామని చెప్పారు. ఖమ్మం జిల్లాను చూసినప్పుడల్లా తన గుండె సల్లబడుతుందని భావోద్వేగానికి లోనయ్యారు. గత పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని అనేక ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శిస్తూ.. ఇకపై కృష్ణా, గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాలోని ప్రతి అంగుళం తడవాలని ఆకాంక్షించారు.

జిల్లా అభివృద్ధికి అన్ని అవకాశాలు ఇస్తున్నామని చెబుతూ.. ముఖ్యమైన శాఖలన్నీ ఖమ్మం జిల్లా నాయకులైన భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్దే ఉన్నాయని.. వీరు ముగ్గురూ తలచుకుంటే జిల్లాకు రానిదంటూ ఏదీ లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటును ఆయుధంగా ఉపయోగించి మంచి సర్పంచ్‌లను ఎన్నుకోవాలని.. డబ్బుకో, మందుకో ఓటేస్తే గ్రామాలు మునుగుతాయని సూచించారు.

## మంచి మనసు చాటుకున్న మాజీ సీఎం కేసీఆర్..

కష్టాన్ని గుర్తు చేస్తూ.. రాష్ట్రం కోసం కిష్టయ్య త్యాగం చేసినప్పుడు చిన్నపిల్లలుగా ఉన్న వారిని తల్లి ఎంతో కష్టపడి సాదుకొని చదివించిందని కేసీఆర్ ప్రశంసించారు. "మీరు ఇప్పుడు ప్రయోజకులయ్యారు. తల్లికి ఏ కష్టం రాకుండా చూసుకోండి" అని పిల్లలు రాహుల్, ఆయన కుమార్తెకు సూచించారు. ఏ సమయంలోనైనా తన సహకారం ఉ ంటుందని వారికి భరోసా ఇచ్చారు.

## రైజింగ్ గ్లోబల్ సదస్సుకు సీఎంలకు ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబర్ 02 (నమస్తే హైదరా బాద్) :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధాని మోదీ సహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని మోదీని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులను సదస్సుకు ఆహ్వానించనున్నారు. సీఎం సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి ముఖ్యమంత్రులను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. ఢిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది.

## రాజ్‌భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్..

నినాదానికి అనుగుణంగా ఈ మార్పు చేయాలని కేంద్రం నిర్ణయించుకుంది.. దీనికి అనుగుణంగా.. కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన చేసింది.. దేశవ్యాప్తంగా గవర్నర్ల అధికారిక నివాసం, కార్యాలయ భవనంగా ఉన్న 'రాజ్ భవన్' పేరును 'లోక్ భవన్'గా మార్పు చేస్తున్నట్లు ఈ నెల 25వ తేదీన జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది.. దేశంలో ఎక్కడా 'రాజ్ భవన్' అనే పదం అధికారికంగా ఉపయోగించరాదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. రాజ్యాంగంలో గవర్నర్ పదవి రాజన్యతకు ప్రతీక కాదని, ప్రజల ప్రతినిధిగా పనిచేసే వ్యవస్థ అనే ఉద్దేశంతో 'లోక్ భవన్' అంటే.. ప్రజల భవనం గా కొత్త పేరును ఎంచుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయ. ఈ మార్పు ద్వారా రాజ్యాంగ గణతంత్ర విలువలను మరింత బలపరుస్తున్నట్లు పేర్కొంటున్నారు..అయితే.. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారతదేశ ప్రభుత్వ సంస్థలు నిశ్శబ్దంగా.. లోతైన మార్పునకు గురవుతున్నాయి. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక .. నైతికమైనది.. అంటూ మోదీ ప్రభుత్వం గుర్తుచేస్తోంది..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో, పాలనా స్థలాలు కర్తవ్యం %-% పారదర్శకతను ప్రతిబింబించేలా పునర్నిర్మించబడ్డాయి. ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఇప్పుడు ఒక సాధారణ ఆలోచనను సూచిస్తుంది.. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి ఉంది.. అనేలా ప్రతి నిర్ణయం ప్రతిబింబిస్తోంది.

అంతకుముందు రాజ్ పథ్ .. కర్తవ్య మార్గంగా మారింది. ఒక మైలురాయి వీధి ఇప్పుడు ఒక సందేశాన్ని కలిగి ఉంది. అధికారం ఒక హక్కు కాదు. ఇది ఒక విధి. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తామని ప్రధాని మోదీ చెప్పిన విధంగా.. ఇండియా గేట్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఉన్న మార్గాన్ని కర్తవ్యపథ్‌గా నామకరణం చేశారు.

మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి అధికారిక నివాసాన్ని 2016లో సెవెన్ రేస్ కోర్స్ నుంచి లోక్ కళ్యాణ్ మార్గ్ గా పేరు మార్చారు.. ఇది ప్రత్యేకతను కాదు, సంక్షేమాన్ని తెలియజేసే పేరు. ఎన్నికైన ప్రతి ప్రభుత్వానికి ముందున్న పనికి గుర్తుగా అభిప్రాయపడ్డారు.ప్రధాని కార్యాలయాన్ని సేవా తీర్థ్ అని నామకరణం చేశారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా %-% జాతీయ ప్రాధాన్యతలు రూపుదిద్దుకునేలా కార్యాలయాన్ని రూపొందించారు..లకేంద్ర సచివాలయానికి కర్తవ్య భవన్ అని పేరు పెట్టారు. ప్రజా సేవ అనేది ఒక నిబద్ధత అనే ఆలోచన చుట్టూ నిర్మించబడిన విశాలమైన పరిపాలనా కేంద్రం..ఈ మార్పులు లోతైన సైద్ధాంతిక పరివర్తనను సూచిస్తాయి. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హోదా కంటే సేవను ఎంచుకుంటోంది. పేర్లలో మార్పు కూడా మనస్తత్వంలో, ఆలోచనల్లో మార్పును సూచిస్తుందని.. పేర్కొంటున్నారు. నేడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. సేవ, కర్తవ్యం, పౌరులే ముందు పాలన అనే భాషను, ఆలోచనలను రేకెత్తించేలా.. గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను లోక్ భవన్‌గా మార్చింది..

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత




**ధర్మసాగర్, డిసెంబర్ 2 (నమస్తే హైదరాబాద్)** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ధర్మసాగర్ మండలం పరిధిలోని పలు గ్రామపంచాయతీలను మరియు దేవునూరు గ్రామంలో నిర్వహించిన నామినేషన్ ప్రక్రియను పరిశీలించడానికి గాను వరంగల్



సెంట్రల్ జోన్ డిసిపి డి కవిత దేవనూరు గ్రామానికి వచ్చి జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు , మరియు పోలీస్ సిబ్బంది ఈ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సూచించినారు. అలాగే ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ను సందర్శించి వివిధ రకాల రికార్డ్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

## నేడు నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**దేవరుప్పుల.కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి**

**ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :**సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. నేడు 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన 91 గ్రామపంచాయతీలు, 800 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు.

5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,

నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను



ఆదేశించినట్లు తెలిపారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.

నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

## మీర్పేట్ హెచ్. బి కాలనీ డివిజన్ లో గ్యార్వి షరీఫ్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీముద్దిన్ ఆహ్వానం మేరకు గ్యారీ షరీఫ్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు భక్తి, ఐక్యత మరియు ఆధ్యాత్మిక ఐక్యతతో నిండిన రోజన్నారు. అందరికీ గ్యార్వి షరీఫ్ ఆశీర్వాదాలు, శాంతి, శ్రేయస్సు మరియు ఆనందం చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా సమాజాన్ని ఐక్య పరచి, మత సామరస్యంతో దైవ ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు పొందే భాగ్యం లభిస్తుందని తాను విశ్వాసిస్తానన్నారు.భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ఐక్యతను సూచిస్తుందని, కాంగ్రెస్ ఈ ఐక్యతా సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తూ పాటిస్తుందన్నారు. మత రాజకీయాలకు దేశంలో ఇక కాలం చెల్లనుందన్నారు. ప్రేమ, సోదరభావంతో మెలగాలాని, అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రహీముద్దీన్ గారు మాట్లాడుతూ-మా ఆహ్వానం మేరకు గ్యార్వి షరీఫ్ వేడుకలో ప్రియతమ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు హాజరు కావడంతో ఈ కార్యక్రమానికి గొప్ప విలువను మరియు ప్రోత్సాహాన్నందించిందన్నారు. ఆయన హృదయపూర్వక మాటలు, మార్గదర్శకత్వం అని, హాజరైన ప్రతి ఒక్కరినీ ప్రేరేపించాయి మరియు సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేశాయన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి విఠల్ నాయక్ ,జిల్లా ఎ ఎం సి డైరెక్టర్ శ్రీ పూర్ణ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, అజీజ్, ఎక్బాల్, నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి, రాకేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సతీష్ యాదవ్, సురేష్ గౌడ్, జానీ, బాబు, నరేందర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కాంగ్రెస్ బలోపేతం: వజ్రేష్ యాదవ్ నియామకం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. తోటకూర వజ్రేష్ యాదవ్ ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలలో విజయం సాధించేలా పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. వజ్రేష్ యాదవ్ అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీని జిల్లాలో బలమైన శక్తిగా తీర్చిదిద్దుతానని తెలిపారు.



# రామంతపూర్ చిన్న చెరువు అభివృద్ధి కోసం నిధులు కేటాయించండి:

## కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని చిన్న చెరువు కట్టను అత్యవసరంగా అభివృద్ధి చేయాలని కోరుతూ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జెడ్సి ఆఫీస్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ అశోక్ రెడ్డి తో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.చెరువు కట్ట రిటైనింగ్ వాల్‌ను మరో ఐదు ఫీట్లు ఎత్తు పెంచడంతో పాటు, ప్రస్తుత చెరువుగట్టు వాకింగ్ ట్రాక్‌ను ఎర్రమట్టి తో సమంగా నింపి పునర్నిర్మాణం చేయాలని కోరారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం సీనియర్ సిటిజన్స్‌కు సిట్‌ఔట్స్, పిల్లలు మరియు పెద్దల కోసం ఓపెన్ జిమ్, మెరుగైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవసరం అయితే, చెరువు అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధులను కూడా తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు తెలిపారు.

# నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న సిసి ఫ్లోరింగ్ పనులను మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణీ వెంకట్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులను త్వరగా పూర్తి చేసి స్థానికుల అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమములో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు బండారు వెంకట్ రావు, ముత్తినేని జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడి



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని పౌరసరఫరాల భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో పాటు, '1967' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన కంట్రోల్ రూమ్ పనితీరును పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందుకుగాను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు.రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్, టోకెన్ల జారీలో జాప్యం, తూకంలో సమస్యలు, రవాణా, గోనె సంచుల కొరత వంటి ఏ సమస్య ఉన్నా 1967 నంబర్‌కు కాల్ చేయవచ్చని మంత్రి సూచించారు. ఈ హెల్ప్‌లైన్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంది. ఫిర్యాదు చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, టోకెన్ నంబర్, గ్రామ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బస్వ వెంకన్న



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా బస్వ వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు, బస్వ వెంకన్నను పేరును సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపల్ల సుందర్ రం రెడ్డి తెలిపారు.

# యాసిడ్ దాడి బాధితురాలను పరామర్శించిన బీఎస్పీ నాయకులు



**కాజిపేట్ డిసెంబర్ 2 నమస్తే హైదరాబాద్** హన్మకొండ జిల్లా,ఖాజీపేట మండలం కడిపికొండ గ్రామపంచాయతీ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు చేసిన కెమికల్ యాసిడ్ దాడి జరిగిన సంఘటనలో గాయపడిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని తాటికాయల సునందను బీఎస్పీ నాయకులు హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రశాంత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు జోనల్ ఇన్చార్జి వైనాల కార్తీక్ వరంగల్ జిల్లా ఇన్చార్జి వస్కుల ప్రవీణ్ కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల భరత్, పోలేపాక శ్రీధర్, పోలేపాక రాజేందర్ ఎంజిఎం ఆసుపత్రి వెళ్లి గాయపడిన అమ్మాయిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు ఈ సందర్భంగ మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి అమ్మాయికి మెరుగైన వైద్యం అందించాలి అని కోరారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



**తిరుమలగిరి,డిసెంబర్ 2 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** గ్రామ పంచాయితీ ఎన్నికలని పకడ్బందీగా నిర్వహించాలని , ఇందుకోసం నియమావళిని అవగాహన చేసుకుని ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎంపీ డి ఓ లాజర్ తెలిపినారు. తిరుమలగిరి మండలం మోడల్ స్కూల్ ఆనంతారం నందు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్ , మాస్టర్ ట్రైనర్లు కే. అశోక్ రెడ్డి , పి సైదులు , కే సత్యనారాయణ రెడ్డి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రహీం ఖాన్ గూడ 7వ వార్డుకు నామినేషన్ వేసిన శంకర్ రెడ్డి




**బీబీనగర్ డిసెంబర్ 2 (నమస్తే హైదరాబాద్)** భువనగిరి జిల్లా, బీబీనగర్ మండల్ రహీం ఖాన్ గూడ 7వ వార్డ్ కు నామినేషన్ వేసిన ఎలిమినేటి శంకర్ రెడ్డి. ఈ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నన్ను గెలిపిస్తే వాడను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సత్యనారాయణ, ఎలిమినేటి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్సి మేడ్చల్ సెక్రటరీగా సమీర్, ఘట్కేసర్ మండల అధ్యక్షుడిగా నర్సింగరావు



**పోచారం, డిసెంబర్ 2 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా లో జితేందర్ సింగ్ రాణా (హెచ్ఆర్సీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ) చేతుల మీదగా సమీర్ కు హెచ్ ఆర్ సి మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా, ఘట్కేసర్ మండల అధ్యక్షుడుగా నర్సింగ్ రావు ని ఎన్నుకోబడ్డ నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి మక్సుద్ (హెచ్ఆర్సీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ) కనకం నాగరాజు (హెచ్ఆర్సి మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ), ప్రసాద్ (హెచ్ఆర్సీ మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ) పాల్గొన్నారు.

# కామారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చింత చంద్రయ్య



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సూచనల మేరకు దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ చింత చంద్రయ్యను బలపరిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చింత చంద్రయ్య గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు ఎవరికీ కష్టం వచ్చినా ఆదుకుంటానని తెలిపారు.

# చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు నలుగురు నూతన ఉపాధ్యాయుల నియామకం:

## కార్పొరేటర్ గీత ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపిన అధ్యాపక బృందం

**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని చిల్కానగర్ ఎంపీపీ ఎస్ గవర్నమెంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ అంజిరెడ్డి చిల్కానగర్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ గీత ప్రవీణ్ వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డీఈవో విజయలక్ష్మి ని ఉపాధ్యాయుల కొరత గురించి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలకు తరగతులకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే కొత్త టీచర్లను ఏర్పాటు చేసి పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా చూడాలని, చెప్పిన వెంటనే డీఈవో విజయలక్ష్మి నలుగురు నూతన ఉపాధ్యాయులను చిలుకా నగర్ ప్రభుత్వ పాఠశాలకు డిప్యూటేషన్ పై వేయడం జరిగింది. వెంటనే స్పందించిన డీఈఓ విజయలక్ష్మి, ఉప్పల్ శాసనసభ్యులకు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్





**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో మర్యాదపూర్వకంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సత్కరించి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. జరగబోయే స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ కు సూచించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు చేరువైన చూడాలని సూచించినట్లు గడ్డం రవికుమార్ తెలిపారు.

# హబ్సిగూడ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హనుమత్ వ్రతం, ప్రత్యేక పూజలు





**ఉప్పల్, డిసెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్):** విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ ద్వాదశి ఉపరి త్రయోదశి పురస్కరించుకొని హబ్సిగూడలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఘనంగా. అభయాంజనేయ స్వామి, శివ పంచాయతన స్వామి ,శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి లకు పంచామృత సహిత నానావిధ సుగంధ ద్రవ్యాలచే అభిషేకం, లక్ష తులసి దళాలచే అర్చన జరిగింది. ఉదయం 10 శ్రీ హనుమత్ వ్రతం,మండపారాధన,పంపా నది కలశస్థాపన,వ్రత కథలు ఆచరించి తీర్థ ప్రసాద వితరణ ,స్వామి వారి మహా ప్రసాదం తదుపరి అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.ఓ. వెంకన్న , ఆలయం కమిటీ సభ్యులు అంజయ్య గుప్త , రఘునాథ్ రెడ్డి , ధర్మేంద్ర నాయక్(ధర్మా), నందం సంతోష , అర్చకులు రవీందర్ శర్మ , సంతోష్ శర్మ ,రాజేశ్వరీ , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, డిసెంబర్ 2( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లోని శ్రీరామ కాలనీ లో 44 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీలవాసులు రోడ్డు సమస్యలను తెచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. మంగళవారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ డి.ఈ. వినీల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ , మోత్కూరి కృష్ణ శర్మ , బిక్కుమల్ల అంజయ్య గుప్తా , సల్ల ప్రభాకర్ రెడ్డి, శమీర్పేట్ రాకేష్ రెడ్డి, బిక్కు మల్ల సంతోష్ గుప్తా,సంతోష్, బసవరాజు, హరి గుప్తా, ప్రశాంత్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# 792 కోట్ల ఫాల్కన్ గ్రూప్ స్కామ్‌లో ఈడీ కీలక చర్యలు




భారీ మొత్తంలో ఇన్వెస్టర్లను మోసం చేసిన ఫాల్కన్ గ్రూప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక చర్యలు చేపట్టింది. సుమారు రూ.792 కోట్ల ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ స్కామ్‌లో ప్రధాన నిందితుడైన అమర్‌దీప్ కుమార్ కంపెనీకి చెందిన హాకర్ 800ఏ ప్రైవేట్ విమానాన్ని వేలం వేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఈ వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని స్కామ్ బాధితులకు నష్టపరిహారంగా చెల్లించనున్నట్లు ఈడీ స్పష్టం చేసింది.ఈడీ కథనం ప్రకారం, ఫాల్కన్ గ్రూప్ పేరుతో అమర్‌దీప్ కుమార్ నకిలీ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పథకాన్ని ప్రారంభించి, అనేక మంది నుంచి రూ.792 కోట్లు వసూలు చేసి మోసం చేశాడు. ఈ కేసులో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం 2025 ఫిబ్రవరి 11న మూడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయగా, వాటి ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అయితే, ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కావడానికి ముందే అమర్‌దీప్ కుమార్ ఇదే విమానంలో దేశం విడిచి పారిపోయినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు.ఈ కేసులో భాగంగా ఈడీ 2025 మార్చి 7న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ విమానాన్ని స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం ఈ విమానం బేగంపేట ఎయిర్‌పోర్టులో ఉంది. డిసెంబర్ 9న ఎంఎస్టీసీ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ వేలం జరగనుంది. ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 7 వరకు ఈ విమానాన్ని పరిశీలించవచ్చని ఈడీ తెలిపింది.ఈ కేసులో ఇప్పటికే అమర్‌దీప్ సోదరుడు సందీప్ కుమార్, చార్టర్డ్ అకౌంటెంట్ శరద్ చంద్ర తోష్నివాల్, కంపెనీ సీఓఓ ఆర్యన్ సింగ్ ఛాబ్రాలను ఈడీ అరెస్ట్ చేసింది. అలాగే, రూ.18.63 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. విమానం నిర్వహణ ఖర్చులు దాని విలువను మించిపోయే అవకాశం ఉన్నందున, దానిని వేలం వేయడానికి పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ నవంబర్ 20న అనుమతి ఇచ్చింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు

# ఢిల్లీలో జీఎంఆర్ ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ భేటీ



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఏవియేషన్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో విమానాశ్రయాల నిర్మాణ, నిర్వహణ దిగ్గజం జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. విశాఖపట్నం సమీపంలో దేశంలోనే మొట్టమొదటి 'ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ' అభివృద్ధిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు.ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటుతో విశాఖ ప్రాంతం విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు సంబంధించిన విద్య, శిక్షణలకు జాతీయ హబ్‌గా మారనుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను సైతం రాష్ట్రానికి తీసుకురానున్నారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే గేమ్ ఛేంజర్ అవుతుందని, రాష్ట్రంలో ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# హైకోర్టుకు పరకామణి నివేదిక

**రవికుమార్ ఆస్తులపై నివేదిక ఇచ్చిన ఏసీబీ**
**వాటిని కోర్టు ఆఫీసర్‌కు అందజేయండి**
**రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు హైకోర్టు ఆదేశం**
**సీఐడీ నివేదిక మాకిచ్చేలా ఆదేశించండి**
**రవికుమార్ తరపు సీనియర్ న్యాయవాది అభ్యర్థన**
**తోసిపుచ్చిన జడ్జి.. విచారణ ఎల్లుండికి వాయిదా**




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 2: తిరుమల శ్రీవారి పరకామణిలో చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్న వ్యవహారంపై దర్యాప్తు చేసి, నివేదికను సీఐడీ మంగళవారం సీల్డ్ కవర్‌లో హైకోర్టు ముందు ఉంచింది. ఆ నివేదికను హైకోర్టు రిజిస్ట్రార్(జ్యుడీషియల్)వద్ద దాఖలు చేసినట్టు తెలిపింది. అలాగే నిందితుడు రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేసి నివేదిక సమర్పించామని ఏసీబీ తరఫు స్టాండింగ్ కౌన్సిల్ కోర్టుకు నివేదించారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్, ఆ నివేదికలను తమ పరిశీలన నిమిత్తం కోర్టు ఆఫీసర్‌కు అందజేయాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించారు. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను తోసిపుచ్చారు. తదుపరి విచారణను ఈనెల ఐదో తేదీకి వాయిదా వేశారు. టీటీడీ పరకామణిలో జరిగిన చోరీకి సంబంధించిన నమోదైన కేసును టీటీడీ బోర్డు తీర్మానం, ఈవో అనుమతి లేకుండానే 2023 సెప్టెంబరు 9న లోక్ అదాలత్ వద్ద ఏవీఎసవో వై.సతీశ్‌కుమార్..... రవికుమార్‌తో రాజీ చేసుకున్న వ్యవహారం సమగ్రంగా దర్యాప్తు చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. అలాగే పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల స్థిర–చర ఆస్తులు, బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతోపాటు, వారు ఆ ఆస్తులు వారి ఆదాయానికి తగ్గట్లే ఆర్జించారా? అనే కోణంలో లోతైన దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. ఈ వ్యాజ్యం మంగళవారం విచారణకు రాగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాణిని సోమయాజి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద దాఖలు చేశామన్నారు. ఏసీబీ స్టాండింగ్ కౌన్సిల్ సీతిరాజు శ్యామ్ సుందర్ స్పందిస్తూ...రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు జరిపి నివేదికను కోర్టు ముందు ఉంచామని తెలిపారు. రవికుమార్ తరఫున సీనియర్ న్యాయవాది సి.నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ... సీఐడీ 156 పేజీలతో నివేదిక దాఖలు చేసినట్లు, 40 మంది సాక్షులను విచారించినట్లు టీటీడీ చైర్మన్‌కు చెందిన ఓ టీవీ చానల్ స్క్రోలింగ్ వేసిందని, ఆ నివేదికను తమకు కూడా అందజేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. ఆ నివేదిక నిందితుడి కోసం కాదన్నారు. ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి తరఫున సీనియర్ న్యాయవాది ఉన్నం మురలీధరరావు వాదనలు వినిపిస్తూ.... వ్యాజ్యంలో తమను ప్రతివాదిగా చేర్చి, వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలంటూ ఇంప్లీడ్ పిటిషన్ వేశామని, దానిని అనుమతించాలని కోరారు. కేసు విచారణలో కోర్టుకు సహాయకారీగా ఉంటామన్నారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ, అవసరమైతే తప్పనిసరిగా మీ సహకారం తీసుకుంటామని తెలిపారు.

## కొండపల్లి మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక..

**ఎన్నిక పత్రాలను అందించి అభినందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్..**





**నమస్తే హైదరాబాద్ :** నూతనంగా ఎన్నికైన కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, అక్కల రామ మోహన్ రావు (గాంధి), నూతల పాటి బాల అభినందించారు.కొండపల్లి పురపాలిక కో– ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో మంగళవారం చైర్మన్ చిట్టిబాబు, ఇన్చార్జి కమిషనర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు.
తెలుగుదేశం పార్టీ నుంచి మాబు సుభానీ, జనసేన పార్టీ నుంచి యర్రంశెట్టి సాంబశివరావు (నాని), బీజేపీ నుంచి షేక్ నగీనా ఇప్పటికే నామినేషన్లు సమర్పించగా వీరు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమిలో భాగంగా ఈ ముగ్గురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులకు సూచించారు.మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా సుపరిపాలన..

**మైలవరం ప్రజల చెంతకు జిల్లా యంత్రాంగం..**
**మైలవరం నియోజకవర్గ ప్రజల నుంచి 595 అర్జీల స్వీకరణ..**
**ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం..**
**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**

**నమస్తే హైదరాబాద్ :** ప్రజల సమస్యలు తీర్చడానికే నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మరియు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తో కలిసి కలెక్టర్ లక్ష్మీశ మైలవరంలోని ఎస్వీ కళ్యాణమండపంలో మంగళవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 595 అర్జీలు వచ్చాయి. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు తదితరాలతో పాటు వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి కూడా అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలు వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రానవసరం లేకుండా నియోజకవర్గ స్థాయిలోనే తమ సమస్యలు తెలియజేసే అవకాశాన్ని నియోజకవర్గ పీజీఆర్ఎస్ కార్యక్రమాలు కల్పిస్తున్నాయన్నారు. జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రజల చెంతకు వచ్చిందని తెలిపారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించకుండా, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసనసభ్యులు వసంత వెంకట




కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజా క్షేమం, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని.. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్‌తో పాటు స్థానిక సచివాలయాల దృష్టికీ తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి.వి.సతీష్, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో సమస్యలా.. టోల్ ఫ్రీ నంబర్ ఇదే

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా రైతు సేవా కేంద్రాలతో పాటుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. అలాగే కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పండిన ప్రతి ధాన్యం గింజనూ కొంటామంటున్న ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ .. అవసరమైతే ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంక్రాంతి వరకూ పొడిగిస్తామని ఇటీవల ప్రకటించారు . ఇక ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటి దాకా రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. మరోవైపు రైతులు ధాన్యం విక్రయాల సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసింది. విజయవాడ కానూరు పౌరసరఫరాల శాఖ భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏ సమస్య అయినా రైతులు వెంటనే తెలియజేయడానికి 1967 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ నంబర్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని.. ధాన్యం అమ్మకాల సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ఈ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, ఆర్ఎస్కే/మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఒ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత,ధాన్యం కొనుగోలు ఆగిపోవడం వంటి సమస్యలపై రైతులు 1967కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. అయితే ఈ



నంబర్‌కు ఫోన్ చేసేముందు రైతులు కొన్ని వివరాలను దగ్గరలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. రైతులు తమ ఆధార్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్,టోకెన్ నెంబర్, గ్రామం పేరు,ఆర్ఎస్కే వివరాలను దగ్గరలో ఉంచుకోవాలని సూచించారు రైతులు కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదు చేసిన తర్వాత.. ఆ ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తామని.. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని నాదెండ్ల మనోహర్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా పౌర సరఫరాల శాఖ అధికారులు మండలాల వారీగా రైతులు, రైస్ మిల్లర్లు, ఆర్ఎస్కే నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని సూచనలు అందిస్తున్నారని తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యంగా..

**6 నుంచి లోకేశ్ విదేశీ పర్యటన**
**తొలి రోజు డాల్‌సలో ప్రవాసులతో భేటీ**
**7–9 తేదీల్లో దిగ్గజ సంస్థల అధినేతలతో 'బిజినెస్ టు బిజినెస్' సమావేశాలు**
**11, 12ల్లో కెనడాలో పారిశ్రామికవేత్తలతో భేటీ**
**వెంట ఉన్నతాధికారుల బృందం**



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 2 రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ రాకతో కొత్త ఉత్సాహంతో.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి లోకేశ్ అమెరికా, కెనడా పర్యటనలకు సిద్ధమయ్యారు. ఈ నెల 6నుంచి 9వరకూ అమెరికాలో, 11, 12 తేదీల్లో కెనడాలో ఆయన పర్యటిస్తారు. ఆయన వెంట సీఎంవో కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో శ్రీకాంత్‌వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు వెళ్తున్నారు. 6న డాల్‌సలో ప్రవాసులతో లోకేశ్ భేటీ అవుతారు. 7 నుంచి 9 వరకు శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్కుల్లో పర్యటిస్తారు. ప్రపంచ శ్రేణి పారిశ్రామిక దిగ్గజ సంస్థల యాజమాన్యాలు, సీఈవోలతో 'బిజినెస్ టు బిజినెస్' ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని వివరిస్తారు. 11, 12 తేదీల్లో కెనడాలోని మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థలతో సమావేశమవుతారు. ఈ ఏడాది అక్టోబరులో కూడా లోకేశ్ అమెరికాలో పర్యటించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సుస్థిర ప్రభుత్వం, అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు నాయకత్వం గురించి పారిశ్రామికవేత్తలకు వివరించారు. విశాఖలో గత నెలలో జరిగిన భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఆ సందర్భంగా పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన ప్రముఖ సంస్థల గురించి.. తాజాగా చేపడుతున్న అమెరికా, కెనడా పర్యటనల్లో తెలియజేస్తారు. వాటి దారిలోనే రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని బడా కంపెనీలను ఆహ్వానిస్తారు.

# ఆసుపత్రులకు క్యూకడుతున్న బాధితులు



కాకినాడ/ అమలాపురం/రాజమహేంద్రవరం అర్బన్‌సీజన్ మారింది. చలిగాలుల తాకిడి అధికమైంది. తుఫాన్ ప్రభావంతో ఒక వైపు వానలు కురుస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులు అధికంగా జ్వరాల బారిన పడుతున్నారు. శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గాలిలో వైరస్ కారణంగా చికెన్ ఫాక్స్, విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పు లు, గొంతు నొప్పి, కీళ్ల నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలతో క్యూ కడుతున్నారు. కొన్ని నెలలుగా డెంగీ, మలేరియా కేసులు నమోదవుతుండగా స్క్రబ్ టైఫస్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి.ఫీవర్స్.. వైరల్!ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జ్వర పీడితులు పెరుగుతున్నారు. చిన్న,పెద్ద, తేడా లేకుండా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. గత వారం రోజులుగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. సాధారణంగా కాకినాడ జీజీహెచ్‌కు ప్రతిరోజూ 2 వేలకు పైగా ఓపీ ఉంటుంది.వీరిలో జ్వర పీడితులే అధికంగా ఉంటున్నారు. రాజ మహేంద్రవరం జీజీహెచ్‌లో ప్రతిరోజూ సుమారు వెయ్యి నుంచి 1200ల వరకూ ఓపీ ఉంటే వీరిలో ఎక్కువ మంది సీజనల్ వ్యా??ధులతోనే ఆసుపత్రికి వస్తున్నట్టు జనరల్ మెడిసిన్ వైద్యులు చెబుతున్నారు. కోనసీమలోనూ ఇదే పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులు, గొంతునొప్పి లక్షణాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. ఇంట్లో ఒకరి తర్వాత ఒకరు విషజ్వరాల బారిన పడుతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో నీరసించి పోతున్నా రు.జ్వరం తగ్గినా ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు మాత్రం తగ్గడం లేదని మళ్లీ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.అసలే జ్వరంతో రోగులు బాధపడుతుంటే రకరకాల టెస్టులతో ప్రైవేటు ఆస్పత్రుల డాక్టర్లు మరింత నీరసించేలా చేస్తున్నారు.రక్త, బీపీ, షుగర్ టెస్టులతో పిండేస్తు న్నారు. పలువురు ఆసుపత్రులకు వెళ్లేం దుకే భయపడుతున్నారు.కాకినాడలో స్క్రబ్ టైఫస్..ఈ ఏడాది జనవరి నుంచి పరిశీలిస్తే కాకినాడలో ఐదు వేల మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 200కిపైగా డెంగీ కేసులు నమోదయ్యాయి. నాలుగు నెలలుగా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు కలవరపెడుతున్నాయి. నల్లి లాంటి ఓ కీటకం కుట్టడం ద్వారా కుట్టినచోట దద్దుర్లు, నల్లటి మచ్చలు ఏర్పడడం, జ్వరం, వాంతులు, తల, ఒంటి నొప్పులు, పొడి దగ్గు లక్షణాలతో ఆస్పత్రికి వచ్చేవారు అధికమయ్యారు. లాలాజలంతో ఈ ఇన్ఫెక్షన్ ఒకరి నుంచి మరొకరికి సోకుతున్నట్టు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. కాకినాడ జిల్లాలోనే అత్యధికంగా 1452 మందికి పరీక్షలు చేయగా 148 కేసులు నమోదయ్యాయి. కాకినాడ, అర్బన్, గ్రామీణ ప్రాంతాలతో పాటు సామర్లకోట, పెద్దాపురం తుని, ప్రత్తిపాడు ప్రాంతాల నుంచి ఎక్కువ కేసులు వచ్చాయి. మిగతా మండలాల్లోను ఈ వ్యాధి బాధితులు ఉన్నారు. గత నెల నవంబర్‌లో 251 మందిని పరీక్షించగా 47మంది ఈ వ్యాధికి గురయ్యారు.కోనసీమలో డెంగీ కోనసీమ జిల్లాలోనూ జ్వరపీడితులు ఉన్నా రు. గతేడాది జిల్లాలో 292 డెంగీ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 34 కేసులు నమోదయ్యాయి. వైరల్ జ్వరాల బారిన పడినవారు గతంలో రోజువారీ నివేదికల్లో 250 మంది ఉండేవారు. ప్రస్తుతం రోజుకు 170 నుంచి 180 మంది ఉంటున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు మలేరియా కేసులు నమోదయ్యాయని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు వెల్లడించారు. నవంబరులో అమలాపురం ఏరియా ఆసుపత్రిలో అవుట్ పేషెంట్ విభాగంలో 61మందిని జ్వర పీడితులుగా గుర్తించారు. మరో 15 మంది ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకున్నారు. ప్రస్తుతం రోజుకు ఇద్దరు, ముగ్గురు మాత్రమే వైరల్ జ్వరాల బారిన పడుతున్నారు. ఒక డెంగీ కేసుకు ఆస్పత్రిలో వైద్యం చేయగా ఇద్దరు ఓపీ విభాగంలో డెంగీ పాజిటివ్‌గా గుర్తించామని అమలాపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు వెల్లడించారు. జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులేమీ నమోదుకాలేదని డీఎంహెచ్‌వో దుర్గారావురావు వెల్లడించారు.
'తూర్పు'న ఇలా.. తూర్పుగోదావరి జిల్లాలో మలేరియా, న్యుమోనియా, డెంగీ కేసులు నమోదవుతున్నాయి. ఇన్‌పేషెంట్ కేసులు తక్కువగానే ఉన్నా అవుట్‌పేషెంట్లు ఎక్కువ మంది ఉంటున్నారు. పిడియాట్రిక్ విభాగంలో శ్వాసకోశ సంబంధిత సమస్యలతో చిన్నారులు వైద్యానికి వస్తున్నారు. జ్వరకేసులు నమోదవుతున్నాయి. పక్కనున్న ఏఎస్ఆర్ జిల్లా నుంచి మలేరియా కేసులు వస్తున్నాయని.. తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం జీరో అని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు.

# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. ఒకరి పరిస్థితి విషమం

**నమస్తే హైదరాబాద్ :**గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన కలకలం సృష్టించింది. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, వీరిలో ఒక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటన ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.
విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ రోజు ఉదయం వారికి అల్పాహారంగా ఉప్మా అందించారు. ఆ ఉప్మాలో పురుగులు వచ్చాయని విద్యార్థులు గుర్తించి వెంటనే ఆ విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. వార్డెన్ ఉప్మాను పారవేయించినప్పటికీ.. విద్యార్థులు ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అయితే, పాఠశాలకు వెళ్లిన అరగంట తర్వాత విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులు మొదలయ్యాయి. దీంతో వెంటనే పాఠశాల సిబ్బంది స్పందించి అస్వస్థతకు గురైన విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండవచ్చని వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

6 లో



ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై తెలంగాణ జాగృతి చీఫ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రంలో నిత్యం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యలు కూడా ఆవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. ఇన్ని జరుగుతున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని.. తీరు మార్చుకోవటం లేదని ఫైర్ అయ్యారు. గద్వాల ఎస్టీ సంక్షేమ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనాన్ని, పేదింటి బిడ్డలంటే లెక్కలేనితనాన్ని బయటపెట్టిందని కవిత విమర్శించారు. విద్యాశాఖ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నప్పటికీ.. ఆయన ఇలాకాలోనే వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటని కవిత ఆక్షేపించారు.

# కమ్మేస్తున్న పొగ

**- విజయవాడకు పొంచి ఉన్న కాలుష్యం ముప్పు- ఉమ్మడి కృష్ణాజిల్లాలో వందలాది ఎకరాల్లోని గడ్డి వ్యర్థాలకు నిప్పు**

**- భారీగా వ్యాపిస్తున్న పొగ.. నగర ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**

**- గుండె, క్యాన్సర్, ఊపిరితిత్తులు, శ్వాశకోశ వ్యాధులు ప్రబలే ప్రమాదం**



**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి కృష్ణాజిల్లాలో వరి కోతలు సగం వరకు పూర్తయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా తెరిచారు. ఎన్టీఆర్ జిల్లాలో 1.20 లక్షల హెక్టార్లు, కృష్ణాజిల్లాలో 1.61 లక్షల హెక్టార్లలో వరి పంట వేశారు. దాదాపుగా రెండు జిల్లాల్లో 20 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. మళ్లీ పంటలకు భూములు సిద్ధం చేసుకునే దానిలో భాగంగా పొలాల్లోని ఎండు దుబ్బులను తొలగించటం ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ట్రాక్టర్‌తో దున్నటం, ఆ తర్వాత వాటిని ఏరటం రైతులకు పనిగా మారుతోంది. దీంతో రైతులు ఖర్చు లేకుండా ఉండటం కోసం వరి దుబ్బులను కాల్చేస్తున్నారు.

విజయవాడను చుట్టుముడుతున్న కాలుష్యం

జగ్గయ్యపేట రూరల్, తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల పరిధిలో వరి చేలను తగలబెడుతున్నారు. వందలాది ఎకరాల్లో త గలబెట్టడం వల్ల దట్టంగా పొగ వ్యాపిస్తోంది. గాలి వాటుకు కొంత తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట, ఖమ్మం జిల్లాల వైపు వెళ్తోంది. మరికొంత రాజధాని అమరావతి, విజయవాడ నగరాలను చుట్టిముట్టేస్తోంది. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చేలలో వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారు. తూర్పుకృష్ణాలో పెడన, బంటుమిల్లి, పెదపారుపూడి మండలాల్లో వరి కోతలు పూర్తి కావటంతో వందలాది ఎకరాల్లో వ్యర్థ గడ్డిని తగలబెడుతున్నారు. పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా, తూర్పు కృష్ణాజిల్లాలకు మధ్యన విజయవాడ నగరం ఉంది. దీంతో రెండు జిల్లాల ప్రభావం విజయవాడ మీద పడుతోంది.ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావంవరి చేలల్లో గడ్డి, ఇతర వ్యర్థాలు తగలబెట్టడం వల్ల వచ్చే పొగ ద్వారా కార్బన్ మోనాక్సైడ్, నై ట్రోజన్ ఆక్సైడ్స్, పాలీసైక్లిక్ అరోమేటిక్ హైడ్రోకార్బన్స్, సల్ఫర్ డయాక్సైడ్స్‌తో పాటు ఫార్మాల్డిహైడ్, బెంజీన్, అసిటాల్డిహైడ్ వంటి అసిడిటీవ్ గ్యాసెస్, డయాక్సిన్స్, ఫ్యూరాన్లు, మీథేన్, కార్బన్ డై అక్సిడ్ తదితర విషతుల్య వాయువులు ఉత్పత్తి అవుతాయి. వీటిని పీల్చడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. గుండె, ఊపిరితిత్తులు, క్యాన్సర్, శ్వాశకోశ సమస్యలు, క్రానిక్ బ్రాంకైటిస్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. దుమ్ము, పొగ వల్ల ఊపిరితిత్తులపై ప్రభావం పడటం వల్ల దగ్గు, ఉబ్బసం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు తలెత్తుతాయి. పొగ ద్వారా కళ్లల్లో మంట, నీరు కారడం, ముక్కు, గొంతు నొప్పి వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.పర్యావరణానికి చేటుచేలల్లో గడ్డి తగలబెట్టడం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భూమిలో వేడిని పెంచడంతో పాటు అత్యధిక వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం వంటి సహజ విపత్తులకు కూడా పరోక్షంగా ఈ కాలుష్యం కారణం కానుంది. మట్టి సారాన్ని నష్టపర చటమే కాకుండా వృక్ష సంపద, వన్య ప్రాణులపై ప్రభావాన్ని చూపిస్తుంది. కాలుష్యంపై రైతులకు అవగాహన అవసరం పంటలు వేసే ముందు, కోతల ముందు రైతులకు అధికారులు పెద్ద ఎత్తున వ్యర్థ నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పర్యావరణానికి హాని కల్పిస్తున్న తీరు, ప్రజల ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో వివరించాలి. విద్యార్థుల ద్వారా తమ తల్లిదండ్రులకు చెప్పించటం వంటివి చేయాలి. అయినా పట్టించుకోకపోతే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులన్నింటినీ ఈవీలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. దీనికి అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం నాడు సచివాలయంలో విద్యుత్ శాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలకమైన ఈ పరిశ్రమలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని, ఇందుకు జెన్‌కో, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని ఒక 'న్యూ ఎనర్జీ హబ్'గా మార్చాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లోనే తమ పనులను ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో 'పవర్ స్వాపింగ్' ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందని, విద్యుత్‌ను వినియోగించుకోకుండానే కంపెనీలకు ఆ ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సమర్ధ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే ఆ భారాన్ని సున్నాకు తగ్గించగలిగామని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌ల సీఎండీలు పాల్గొన్నారు.

# గనుల శాఖకు సీఎం ఆదేశం.. ఇసుక రీచ్‌లలో డ్రోన్, శాటిలైట్ నిఘా పెట్టాలి

**6 జిల్లాల్లో సంతృప్త స్థాయి ఎందుకు తగ్గింది?.. మీరంతా ఏం చేస్తున్నారని ఆగ్రహం**

**రవాణాదారులు ప్రజల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారన్న అధికారులు**

**అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకోండి.. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వండి**

**గనుల శాఖా నిరంతరం పర్యవేక్షించాలి.. వాహనాలను సీజ్ చేసి కేసులు పెట్టండి**



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉచిత ఇసుక పథకం పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఇసుక పంపిణీ, రవాణా వంటి కీలక అంశాల్లో ప్రభుత్వ కృషికి తగినట్లుగా ప్రజల్లో సంతృప్తిస్థాయి పెరగాలని దిశానిర్దేశం చేశారు. ఉచితం పేరిట కొన్ని చోట్ల అక్రమార్కులు ఇసుకను దారి మళ్లిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నందున.. నిరంతరం రీచ్‌లపై డ్రోన్, శాటిలైట్ వ్యవస్థలతో నిఘాపెట్టాలని స్పష్టంచేశారు. రీచ్ ల నుంచి అక్రమంగా ఇసుకను తవ్వితీసేవారిపైన, గృహావసరాల కోసమంటూ తీసుకున్న ఇసుకను బ్లాక్‌మార్కెట్ చేసేవారిపైన ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. గనుల శాఖపై మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. గనుల శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం.. ఇసుకకు సంబంధించిన పీపీపీ విధానం (రీచ్, డిపోలో ప్రైవేటు విక్రయాలు)పై ఆరు జిల్లాల్లో ప్రజల సంతృప్త స్థాయి బాగా త గ్గింది. ఆర్‌టీజీఎస్ నిర్వహించిన సర్వేల్లో.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 49.7 శాతం, నెల్లూరు-50.4శాతం, గుంటూరు-56.4శాతం, కృష్ణా-59.2శాతం, శ్రీకాకుళం-60.9శాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 63.4 శాతమే సంతృప్త స్థాయి వచ్చింది. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందని సీఎం అధికారులను ప్రశ్నించారు. లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదని అడిగారు. ఇసుక స్టాక్ పాయింట్లు మూసివేయడం ఒక కారణమని గనుల శాఖ అధికారి ప్రవీణ్ నివేదించారు. ఇదొక్కటే కారణంలా కనిపించడం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.దాంతో అధికారులు అసలు విషయం నివేదించారు. ఇసుక పంపిణీకి ప్రజల నుంచి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. వారానికి ఒక్కరికి ఒక ట్రిప్పేనంటూ రవాణాదారులు తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఇంత జరుగుతుంటే జిల్లాల్లో గనుల శాఖ, విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని సీఎం నిలదీశారు. తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఉమ్మడి గోదావరి, ప్రకాశం, కడప జిల్లాల్లో అధికారుల తనిఖీలు, పర్యవేక్షణ బాగున్నాయని గనుల అధికారులు నివేదించగా.. ఇదే పని సంతృప్త స్థాయి తగ్గిన ప్రాంతాల్లో ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది.అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు..

ప్రజల నుంచి అత్యధిక చార్జీలు వసూలు చేసే రవాణాదారులు, డిపో ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వాలని సీఎం స్పష్టంచేశారు. బీచ్‌శాండ్ మైనింగ్ నేపథ్యంలో విశాఖలో క్రిటికల్ మినరల్ క్లస్టర్ (సీఎంసీ)ను ఏర్పాటు చేయాలన్న గనుల శాఖ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. దీనివల్ల పెద్దఎత్తున కంపెనీలు ముందుకొస్తాయని అధికారులు తెలిపారు.

ఇసుక కొరత రావొద్దు.. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుక, మట్టి, కంకర మొదలైనవాటికి కొరత లేకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. సీఆర్‌డీఏ పనులు చేసే కాంట్రాక్టర్లు క్వారీ లీజుల కోసం వెంటనే దరఖాస్తులు చేసుకోవలసి ఉందని అధికారులు తెలిపారు.

# దోర్నాల మండలం ఐనముక్కల గ్రామంలో ఫ్రీహోల్డ్ చేసిన అసైన్డ్ భూమి

**ఉద్యోగ విరమణ చేసినా వదిలేది లేదు**

**వరుసగా తాఖీదులు అందుకుంటున్న పూర్వ తహసీల్దార్లు**

**మొన్న పుల్లలచెరువు, నిన్న దోర్నాల, తాజాగా సీఎస్‌పురం అధికారులు**

**వారిపై వేటుకు రంగం సిద్ధం**

**సహకరించిన సిబ్బందిపైనా చర్యలు**




**నమస్తే హైదరాబాద్ :** త్రిపురాంతకం, డిసెంబరు 2 రెవెన్యూ వ్యవస్థలో అధికారులు అవలీలగా తప్పులు చేస్తున్నారు. కొందరు ఉద్యోగ విరమణకు ముందు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. రిటైరైన తర్వాత పట్టించుకోరన్న ధీమాతో ఇలా వ్యవహరిస్తున్నారు. అలాంటి వారందరికీ ప్రజా ప్రభుత్వం షాక్ ఇస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యాలయానికి అందుతున్న ఫిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమవుతోంది. ఆ మేరకు ఉన్నతాధికారులు అక్రమాలకు పాల్పడ్డ అధికారులకు నోటీసులు ఇస్తున్నారు. వారు ఉద్యోగ విరమణ చేసినా సరే వదలడం లేదు. వారితో అంటకాగి వారు చెప్పినట్లు పనిచేసిన కిందిస్థాయి అధికారులు, సిబ్బందిపై సైతం చర్యలకు సిద్ధమవుతుండటం రెవెన్యూ శాఖలో చర్చనీయాంశమైంది. విధి నిర్వహణలో నిబంధనలకు వ్యతిరేకంగా చేసిన తప్పిదాలపై వివరణ ఇవ్వాలంటూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ నుంచి వరుసగా పూర్వ తహసీల్దార్లు తాఖీదులు అందుకుంటున్నారు.

ఫ్రీహోల్డ్ పేరుతో దోర్నాల తహసీల్దార్ ఇష్టారాజ్యం

దోర్నాల తహసీల్దార్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఎ.వేణుగోపాలరావు మండలంలోని ఐనముక్కల గ్రామంలో 778, 779, 780, 781, 782, 783, 784, 785 సర్వే నెంబర్లలో ఉన్న భూమి వాస్తవం దాచి ఫ్రీహోల్డ్ భూములుగా చూపారు. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 12న వాటిని నిషేధిత భూములు జాబితా నుంచి తొలగించారు. తరువాత యాత వీరప్రసాద్, నరసింహారావు, సత్యదీప్తి పేర్లతో నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారి పేర్లతో మార్కాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగాయి. తరువాత ఈ ముగ్గురు వ్యక్తులు ఎస్‌పీపీ ఫార్మాల్యాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ పేరుతో ఎనీవేర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు. వాస్తవానికి గ్రామంలో భూమిలేని 16 మంది పేదలకు 778/1, 778/2, 779/1, 779/2, 780/1, 780/2, 781/1, 781/2, 782/1, 782/2, 783/1, 783/2, 784/1, 784/2, 785/1, 785/2లలో మొత్తం దాదాపు 73.59 ఎకరాలు 1985లో అసైన్ చేశారు.

మంత్రి ఆదేశాలతో విచారణ

ఈ మొత్తం వ్యవహారంపై రెవెన్యూ శాఖ మంత్రికి ఫిర్యాదు వెళ్లడంతో మార్కాపురం సబ్‌కలెక్టర్ నేతృత్వంలో మార్కాపురం తహసీల్దార్, డీఐ, దోర్నాల సర్వేయర్‌లతో విచారణ కమిటీ వేసి నివేదిక తెప్పించుకున్నారు. ఆ వివరాల ప్రకారం తహసీల్దార్ వేణుగోపాలరావుతోపాటు అప్పటి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇప్పుడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న వి.నాగేశ్వరరావు, అప్పటి ఐనముక్కల వీఆర్వో ప్రస్తుతం దోర్నాల-2 వీఆర్వోగా ఉన్న పి.రవికుమార్‌లను బాధ్యులనుగా పేర్కొంటూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ 10రోజుల్లోపు వివరణ కోరారు. వారిపై వచ్చిన అభియోగాలను అంగీకరిస్తున్నారా? లేదా? అని లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. గడువులోపు వివరణ ఇవ్వకపోతే వచ్చిన అభియోగాలపై ఉన్న ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తహసీల్దార్ వేణుగోపాలరావు ఉద్యోగ విమరణ చేసినప్పటికీ సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా అధికారికంగా ఆయనపై శాఖాపరమైన విచారణ మొదలుపెట్టాలని ప్రతిపాదిస్తామని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తాజాగా సీఎస్‌పురం పూర్వ తహసీల్దార్‌కు నోటీసులు

రెండు రోజుల క్రితం సీఎస్‌పురం పూర్వ తహసీల్దార్ మెర్సీకుమారి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు నోటీసులు జారీ అయ్యాయి. 2016 నుంచి 2017 సెప్టెంబరు వరకు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన తహసీల్దార్, 2018 జూన్ 30 వరకు పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డిప్యూటీ తహసీల్దార్ ఇద్దరిపై వచ్చిన అభియోగాలపై వివరణ కోరారు. వారు పనిచేసిన సమయంలో ఉద్యోగులపై పర్యవేక్షణలోపం, విచ్చలవిడిగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. అప్పట్లో ఒక వీఆర్వో కూడా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వీటితోపాటు పలు అభియోగాలపై విచారణ ముగిసిన అనంతరం వారి నుంచి 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలా పలువురు పూర్వ తహసీల్దార్‌లకు ఇటీవల వరుసగా వస్తున్న తాఖీదులతో రెవెన్యూ ఉద్యోగుల్లో కలకలం మొదలైంది. తప్పుచేసిన వారు ఎప్పటికైనా తప్పించుకోలేరనే సంగతి ఈ ఘటనల ద్వారా రుజువవుతోంది. ఇంకా కొందరిపై విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

# షాక్‌లకు చెక్ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం: సీఎం

**వైసీపీ హయాంలో ధ్వంసం చేశారు**
**నాడు పీపీఏల రద్దుతో 9 వేల కోట్ల భారం**
**సమర్థ నిర్వహణతో చక్కదిద్దాం**
**ప్రజలపై భారం పడకుండా చేశాం**
**ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు**
**ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలు**
**ఆర్టీసీకి త్వరలోనే 1000 ఎలక్ట్రిక్ బస్సులు**
**రాష్ట్రంలో 5 వేల విద్యుత్ చార్జింగ్ స్టేషన్లు**
**ఇతర రాష్ట్రాలతో 'స్వాపింగ్' ఒప్పందాలు**
**ఇంధన రంగంలో ఒప్పందాలను 60 రోజుల్లో అమలు చేయాలి: సీఎం చంద్రబాబు**



**నమస్తే హైదరాబాద్ :** విద్యుత్ శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలుఅమరావతి, డిసెంబరు 2 గత వైసీపీ పాలకులు విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందన్నారు. విద్యుత్తును వినియోగించుకోకుండానే ఆయా కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక విద్యుత్తు వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్తు వ్యవస్థల సమర్థ నిర్వహణ ద్వారా చార్జీలను ఏమాత్రం పెంచకుండా.. రూ.9 వేల కోట్ల భారం ప్రజలపై పడకుండా 'జీరో' చేయగలిగామని సీఎం వివరించారు. సచివాలయంలో మంగళవారం విద్యుత్తు శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు.ప్రోత్సాహకాలు పెంపు

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాదిపాటు విద్యుత్తు ప్రోత్సహకాలను పొడిగిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సహకాలను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరగాలని సీఎం ఆదేశించారు. ప్రత్యేకించి విద్యుత్తు సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్తు కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ 'స్వాపింగ్' ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీఎం సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ భవనాలపై సౌరఫలకాలను ఏర్పాటు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసి సుమారు 150 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజలు కూడా విద్యుత్తు పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు.సమస్యల పరిష్కారంపై దృష్టి: రాష్ట్రంలో విద్యుత్తు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్(ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్తు ఉత్పత్తిలో ఏపీ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని చెప్పారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందన్నారు. విద్యుత్తు సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని, కొనుగోళ్లలోనూ వ్యయం తగ్గించుకోవాలని సూచించారు.

రూ.500 కోట్ల పొదుపు

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసల చొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతర పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి 500 కోట్ల మేర పొదుపు చేయగలిగామన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు చేసుకోవడం ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగంలో విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని, డిమాండ్‌కు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు.

ఆదాయం పెంచేలా చర్యలు

'పీఎం కుసుమ్' కింద దేవదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్తు ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీలో భాగంగా మూల ధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు సీఎం అంగీకారం తెలిపారు.

ఐఐటీ బృందంతో అధ్యయనం

థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడటంతోపాటు దానికి రేటింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. విద్యుత్తు రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ఏటా 'హ్యాక్‌థాన్' నిర్వహించాలని కోరారు. ఈ సమీక్షలో విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు!

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్తు ఉత్పత్తి సాధ్యమవుతుందన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను విద్యుత్ వాహనాలుగా మార్చాలని సూచించారు.

# నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం



**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 18న అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్‌లోని మెజారిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.నెల్లూరు కార్పొరేషన్‌లో మొత్తం 54 డివిజన్లు ఉన్నాయి. అయితే, ఇటీవల రాజకీయ సమీకరణాలు మారడంతో వీరిలో 40 మందికి పైగా కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ప్రస్తుతం టీడీపీకి 42 మంది కార్పొరేటర్ల మద్దతు ఉంది. ఈ సంఖ్యా బలంతో, కొత్త మేయర్‌ను ఎన్నుకోవాలనే ఉద్దేశంతో కార్పొరేటర్లు ఇటీవల కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు.ఈ నోటీసులను పరిశీలించిన కలెక్టర్, అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు తేదీని ఖరారు చేశారు. డిసెంబర్ 18న జరిగే ప్రత్యేక సమావేశంలో ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఓటింగ్‌తో ప్రస్తుత మేయర్ స్రవంతి భవితవ్యం తేలిపోనుంది. అనంతరం కొత్త మేయర్ ఎన్నికకు మార్గం సుగమం కానుంది.

# జలం.. పుష్కలం

నందిగామ, కొండపల్లి, తిరువూరు పురపాలక సంఘాల్లో దశాబ్దాల కాలం నాటి పథకాల ద్వారా నేటికీ మంచినీరు సరఫరా జరుగుతోంది. పట్టణాల్లో జనాభా మూడు రెట్లు పెరిగినా పాత పథకాలతోనే సర్దుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అరకొర నీటిని విడతల వారీగా సరఫరా చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మూడు రోజులకోమారు కూడా ప్రజలకు మంచినీరు సరఫరా కావడం లేదు. వేసవిలో కనీసం వాడకానికి కూడా చుక్కనీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. నందిగామ, కొండపల్లి మున్సిపాల్టీలకు కృష్ణా, మునేరు నదులు అతి దగ్గరలో ఉన్నప్పటికీ భూగర్భ జలాలు తగ్గి నీటి సరఫరా లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. మరో వైపు జనాభా పెరుగుదలతో పట్టణాల విస్తరణ కూడా మరింత జరిగింది. విస్తరించిన ప్రాంతాలకు పైపులైన్లు వేయలేక ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. పాతకాలం నాటి పైపులైన్లు తరచూ మరమ్మతులకు గురి కావడంతో సమర్థవంతంగా మంచినీటి సరఫరా చేయలేకపోతున్నారు. అప్పటి పైపులైన్లు ఇప్పుడు డ్రెయిన్‌ల పక్కన ఉండడం వల్ల లీకులు ఏర్పడి పలుమార్లు మురుగు నీరు సరఫరా అయ్యాయి. దీంతో అంటు వ్యాధులు ప్రబలిన సందర్భాలు కూడా ఉన్నాయి. వేసవి రాగానే మంచినీటి పథకాలకు నీరు అందకపోవడం, మరమ్మతులతో నీటి సరఫరా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శిథిలావస్థకు చేరుతున్న ఈ పథకాల వినియోగం కోసం మునిసిపల్ నిధులు పెద్దయెత్తున వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మంజూరైన మంచినీటి పథకాల నిర్మాణం పూర్తయితే ఈ మూడు మున్సిపాల్టీల ప్రజలు మినరల్ వాటర్ బాటిళ్ల కంటే అత్యంత శుద్ధితో కూడిన నీటిని అందుకోనున్నారు. కేవలం తాగునీరే కాకుండా సాధారణ వినియోగానికి కూడా ఈ నీటినే వినియోగించే అవకాశం ఉంది. మొదటి ఏడు సంవత్సరాల పాటు పథకాలు నిర్మించిన కాంట్రాక్టర్లే నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. దీని వల్ల నిర్మాణ లోపాలను వారే సరి చేస్తారు. దీని వల్ల మున్సిపాల్టీలపై ఆర్థిక భారం పడదు.

నందిగామకు రూ.103 కోట్లు మంజూరు

నందిగామ మున్సిపాల్టీలో 55 వేల జనాభా ఉంది. పరిసర గ్రామాల నుంచి నిత్యం పది వేల మంది వరకూ వచ్చి వెళుతుంటారు. దీంతో మొత్తం 65 వేల మంది జనాభా లెక్కన ప్రతి ఒక్కరికీ 135 లీటర్ల నీటిని అందించేందుకు రూ.103 కోట్లతో ఏఐఐబీ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. కృష్ణానదిపై గుడిమెట్ల వద్ద నిర్మించే ఈ పథకం ద్వారా 18 కిలో మీటర్ల మేర నీరు ప్రవహించి నందిగామ పట్టణంలోని అనాసాగర వద్ద ఏర్పాటు చేసిన ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు 12.5 మిలియన్ లీటర్ల నీరు చేరుతుంది. అత్యా?ధునిక విధానంతో ఇక్కడ నీటిని శుద్ధి చేసి పట్టణంలో ఏర్పాటు చేయనున్న నాలుగు ట్యాంక్‌లకు చేరుస్తారు. వీటి సామర్థ్యం 3800 కిలో లీటర్లు. అక్కడి నుంచి కుళాయిల ద్వారా ఇంటింటికీ నీటిని అందించనున్నారు. ఇందు కోసం పట్టణంలో 4500 కుళాయిలను ఇంటింటికీ ఇవ్వనున్నారు. నలబై కిలో మీటర్ల మేర పైపులైన్ నిర్మాణం చేపట్టనున్నారు. వాస్తవానికి విస్తరించి ఉన్న నందిగామ పట్టణంలో 103 కిలో మీటర్ల మేర పైపులైన్ వేయాల్సి ఉంది. ఈ పథకం ద్వారా నలభై కిలోమీటర్ల వేస్తున్నారు. పాత పైపులైన్‌లో ఇటీవల ఏర్పాటు చేసిన 24 కిలో మీటర్ల పైపులైన్ మాత్రమే ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. పురాతన కాలం నాటి సిమెంట్ పైపులైన్ ద్వారా నీటి పంపిణీ సురక్షితం కాదని, వాటి స్థానంలో కొత్త పైపులైన్ వేయాల్సి ఉంది. ఇందు కోసం ప్రాజెక్ట్ అంచనా రూ.8.5 కోట్ల మేర పెంచాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. అలా చేస్తే పట్టణంలోని అన్ని ప్రాంతాలకూ సమర్థవంతంగా నిరంతరాయ నీటి సరఫరా చేయవచ్చని చెబుతున్నారు. ఈ పథకం పూర్తయితే 2050 నాటికి పెరగనున్న జనాభాకు కూడా తలకు 135 లీటర్ల నీరు అందించే అవకాశం ఉంది.

కొండపల్లిలో రూ.57.15 లక్షలతో ఏర్పాటు

కొండపల్లి మున్సిపాల్టీకి ఇప్పటికే పురా పథకం ద్వారా మంచి నీరు సరఫరా అవుతుంది. పట్టణ జనాభా 71 వేలపైనే ఉంది. ఈ మున్సిపాల్టీకి అమృత పథకం ద్వారా రూ.57.15 లక్షలతో ఫెర్రీ వద్ద పథకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి 2.9 కిలోమీటర్ల మేర పైపులైన్ ద్వారా నీటిని వీటీపీఎస్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నీటిశుద్ధి పథకానికి చేరుస్తారు. అక్కడి నుంచి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఐదు ట్యాంకుల ద్వారా కుళాయిలకు సరఫరా చేయనున్నారు. మొత్తం 4100 కిలో లీటర్ల నీటిని పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే పట్టణంలో యాభై కిలో మీటర్ల మేర అంతర్గత పైపులైన్ ఉండగా, కొత్త పథకం కింద 46 కిలో మీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తారు. కొండపల్లి పట్టణ విస్తీర్ణం, స్వరూపం ఆధారంగా మొత్తం 164 కిలో మీటర్ల మేర పైపులైన్ వేస్తేనే ఇంటింటికీ కుళాయి ఇచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అభిప్రాయ పడుతు న్నారు. ఇందు కోసం మరో రూ.15 కోట్ల అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. పైపులైన్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి పట్టణంలో 12,200 ట్యాప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. ఇదే పనిలో భాగంగా అసంపూర్ణంగా నిలిచి ఉన్న పాత పుర పథకం పనులు కూడా పూర్తి చేసి పూర్తి సామర్థ్యంతో పని చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ. 240.48 కోట్లతో తిరువూరులో రక్షిత మంచినీటి వ్యవస్థ తిరువూరు మున్సిపాల్టీకి సంబంధించిన ఏఐఐబీ ద్వారా రూ.240.48 కోట్లతో మంచినీటి పథకం ఫెర్రీ వద్ద నిర్మించనున్నారు.

# ఆ చిన్న రైల్వే స్టేషన్‌లో 14 రైళ్లు ఆగుతాయని తెలుసా



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాజధానికి సమీపంలోని విజయవాడ రైల్వే స్టేషన్‌కు రద్దీ పెరిగింది. ఈ క్రమంలో రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ రైల్వే స్టేషన్‌కు వెళ్లకుండా రాయనపాడు రైల్వే స్టేషన్ మీదుగా (రాయనపాడు స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా బల్బ్‌కేబిన్ పక్కనుంచి నేరుగా గుణదలకు రైళ్లు) గుణదలకు ఆరేళ్ల క్రితం కొన్ని రైళ్లను పంపారు. దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని రైళ్లను రాయనపాడు మీదుగా మళ్లించిన సంగతి తెలిసిందే. అయితే గతంలో రాయనపాడు మీదుగా రూట్‌ను గూడ్స్ రైళ్ల కోసం ఉపయోగించేవారు. అయితే ఎక్స్‌ప్రెస్‌ల కోసం కూడా మార్పులు చేశారు. కొంతకాలంగా రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా రాయనపాడు రైల్వే స్టేషన్‌లో ఆగుతున్నాయి.

రాయనపాడు రైల్వే స్టేషన్‌లో దాదాపు 14 రైళ్లను ఆపుతున్నారు. రాయనపాడు స్టేషన్ నుంచి నడిచే రైళ్ల విషయంలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయవాడ స్టేషన్‌కు బదులుగా రాయనపాడు స్టేషన్‌లో రైళ్లు ఆగుతున్నాయని తెలియక ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. విశాఖ-నాందేడ్ (20811/12), కాకినాడ పోర్ట్-లింగంపల్లి గౌతమి (12737/38), నాందేడ్-సంబల్‌పూర్ (20809/10), కాకినాడ టౌన్-లింగంపల్లి (12775/76) రైళ్లు ఆగుతున్నాయి. వీటికి తోడు పండుగలు, సెలవుల్లో నడిచే ప్రత్యేక రైళ్లను కూడా రాయనపాడులోనే హాల్ట్ ఇచ్చారు. ఈ విషయం తెలియక ప్రయాణికులు విజయవాడ అనుకుని రాయనపాడుకు టికెట్ బుక్ చేసుకుంటున్నారు. కానీ రైలు అర్ధరాత్రి రాయనపాడులో ఆగుతుంది. అక్కడి నుంచి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక, ఆటోల కోసం ఎక్కువ డబ్బులు చెల్లించాల్సి వస్తోందట.


ప్రధానంగా హైదరాబాద్ నుంచి రైళ్లలో వచ్చే ప్రయాణికులు రాయనపాడు వచ్చాక ఇబ్బందిపడుతున్నారట. హైదరాబాద్ నుంచి వచ్చే రైళ్లు ఎక్కువ అర్ధరాత్రి 12.30, 1, 2 గంటలకు వస్తున్నాయట. ఆరేళ్ల క్రితం ఆర్టీసీ 24 గంటలు బస్సు సర్వీసుల్ని నడుపుతామని చెప్పినా.. ఒక్క సర్వీసు కూడా అందుబాటులో లేదని ప్రయాణికులు చెబుతున్నారు. ఏడు రైళ్లు రాజమహేంద్రవరం, వరంగల్ వైపు వెళ్లేవి ఉన్నాయట. ఆరేళ్ల క్రితం రాయనపాడు రైల్వేస్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ ప్రకటన చేసి చాలా కాలం అయ్యింది. తాజాగా, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఈ పథకం ద్వారా స్టేషన్లకు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. అయితే స్టేషన్‌కు చేరుకోవడానికి, స్టేషన్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళడానికి మెరుగైన రవాణా సదుపాయాలు ఉంటే బావుంటుంది అంటున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తే బావుంటుంది అంటున్నారు. గతంలోనే ఆర్టీసీకి లేఖలు రాసినట్లు రైల్వేశాఖ అధికారులు అంటున్నారు. మరి ఆర్టీసీ ఈ సమస్యపై ఏ మేరకు స్పందిస్తుందో చూడాలి.

# అగమ్యగోచరం



**నమస్తే హైదరాబాద్ :** దర్శి, డిసెంబరు 2 : సాగర్ ఆయకట్టు భూముల్లో సాగు చేసిన వరి పైరు కోతలు ముగిసి ధాన్యం రైతు ముంగిళ్లకు చేరుతున్నప్పటికీ కొనుగోళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధికారులు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నప్పటికీ ఒక్క దానికి కూడా గోతాలు, కాటాలు ఇతర మెటీరియల్ చేరలేదు. దీంతో కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేస్తున్నారు. గత వారం రోజులుగా ఈదురు గాలులతో జల్లులు పడుతుండటంతో కళ్లాల్లో ధాన్యం తడుస్తుందనే భయంతో ప్రైవేటు వ్యాపారులు అడిగిన ధరలకు రైతులు అమ్ముకొంటున్నారు. సకాలంలో అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే అక్కడే అమ్ముకునే అవకాశం ఉండేది. ఇప్పటివరకు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారులు 75 కేజీల బస్తాను కేవలం రూ.1,400కు కొనుగోలు చేస్తున్నారు. అది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే సుమారు రూ.400 తక్కువ. దీంతోపాటు తేమ, తరుగు కింద బస్తాకు 4 కేజీలు అదనంగా తీసుకుంటున్నారు. ఆ విధంగా కూడా రైతులు మరో రూ.100 నష్టపోతున్నారు. మొత్తం మీద ధాన్యం బస్తాకు రూ.500 చొప్పున వచ్చే రాబడిని కోల్పోతున్నారు. ప్రభుత్వం గ్రేడ్-1 రకం 75 కేజీల బస్తాకు రూ.1,792, సాధారణ రకం 75 కేజీల బస్తాకు రూ.1,777 మద్దతు ధర ప్రకటించింది. కొనుగోలు కేంద్రాల్లో ఆ ప్రకారం సేకరిస్తారు. సకాలంలో కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులకు గిట్టుబాటు ధర లభించి ఉండేది. సివిల్ సప్లయీస్ అధికారులు ఏటా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారు. ఈ ఏడాది కేంద్రాల పరిశీలన బాధ్యతను రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినప్పటికీ ఫలితం కన్పించడం లేదు. కొద్దిరోజుల క్రితం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి దర్శిలో కేంద్రాల ఏర్పాటుకు రైస్ మిల్లులను పరిశీలించి వెళ్లారు. ఆసంద ర్భంగా కేంద్రాలు ప్రారంభించినట్లేనని, రైతులు ధాన్యం విక్రయించుకోవ చ్చని తెలిపారు. అయితే, ఇప్పటివరకు కేంద్రాలకు గోతాలు కూడా సరఫరా కాకపోవటంతో ఎక్కడా ధాన్యం సేకరణ ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సినిమా



## బాలీవుడ్‌లో హద్దుల్లేవ్..

చాలామంది హీరోయిన్లు దక్షిణాదిన మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత బాలీవుడ్?లో అవకాశాలు దక్కించుకుంటున్నారు. శ్రీదేవి, తాప్సీ, రకుల్?, పూజా హెగ్డే.. ఇలా చాలామంది హీరోయిన్లు దక్షిణాదిన స్టార్?డమ్? తెచ్చుకున్నాక తమ కెరీర్‌ను విస్తరించుకోవడానికి బాలీవుడ్ వైపు వెళ్లినవాళ్లే.

కానీ, ఈ మలుపు వెనుక దాగి ఉన్న సవాళ్లు, అవకాశాలు ఏమిటి? దక్షిణ చిత్రాల్లో 'హద్దులు' ఉంటాయని, బాలీవుడ్‌లో అవి లేవని ఓ స్టార్? హీరోయిన్? ఓపెన్?గా కామెంట్? చేసింది. తెలుగు, తమిళ్, మలయాళం ఇండస్ట్రీలలో మంచి గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు హిందీ సినిమాల్లోకి ప్రవేశిస్తున్న ఆ హీరోయిన్? చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్?గా మారాయి. ఇంతకీ ఎవరా హీరోయిన్?? .

దక్షిణాది సినీపరిశ్రమపై వ్యాఖ్యలు చేసింది ఎవరో కాదు 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్?లో ఎంట్రీ ఇచ్చిన రాశీకన్నా. మొదటి సినిమాకే మంచి పేరుతెచ్చుకున్న రాశీ వరుస అవకాశాలతో తెలుగుతోపాటు తమిళం, మలయాళంలోనూ రాణిస్తోంది. ఇటీవల తెలుగులో 'తెలుసు కదా' సినిమాలో నటించిన రాశీ, అనేక కమర్షియల్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు పొందింది. కానీ, ఇటీవల రాశీకి సౌత్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయని, దాంతో బాలీవుడ్ పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.తాజాగా సౌత్? సినిమా గురించి మాట్లాడుతూ 'దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది సినిమాల్లో హద్దులు లేవు. సౌత్‌లో అనేక కమర్షియల్ చిత్రాల్లో నటించినప్పటికీ ఇప్పుడు హిందీలో ప్రవేశించేందుకు ఇదే సరైన తరుణం. కథ డిమాండ్ మేరకు అనేక అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి,' అని రాశీ కన్నా తన అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆమె మాటల్లో, సౌత్ సినిమాలు కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు పరిమితమవుతాయి.అక్కడ పాత్రలు, కథలు కొన్ని 'హద్దుల'లోనే ఆగిపోతాయి. 'ముఖ్యంగా దక్షిణాదిలో కమర్షియల్ చిత్రాల్లో నటించడం ఇష్టమే అయినప్పటికీ ఇక్కడ నాకంటూ కొన్ని హద్దులున్నాయి. నటిగా ఈ హద్దులను దాటి నా ప్రతిభను నిరూపించుకుని, నాకంటూ ఓ గుర్తింపు సొంతం చేసుకోవాల్సి ఉంది,' అంటూ రెండు పరిశ్రమల మధ్య తేడా ఏంటో స్పష్టంగా చెప్పుకొచ్చింది.

రాశీ ఖన్నా ప్రస్తుతం పవర్?స్టార్? పవన్?కల్యాణ్?, డైరెక్టర్? హరీశ్? శంకర్? కాంబినేషన్లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, ఒక తమిళ చిత్రం, రెండు హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. రాశీ కన్నా మాటలు దక్షిణాది సినిమా పరిశ్రమకు ఓ మంచి మెసేజ్‌గా మారనున్నాయి. కమర్షియల్ సినిమాలు ఆకర్షణగా ఉన్నా, నటులు తమ ప్రతిభను పూర్తిగా ప్రదర్శించుకోవాలంటే 'హద్దులు' దాటాల్సిందే!





## ఈ ఎండిన పండ్లు రోజూ తింటే..

ప్రూన్స్ తింటే మలబద్ధకం తగ్గుతుంది. ఇది పేగు ఆరోగ్యానికి మంచిది. పాలీఫెనల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర తక్కువ అవుతుంది. డయాబెటీస్ వారికి కూడా మంచిది. ప్రూన్స్‌లో విటమిన్ కే, బోరాన్, పొటాషియం ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం కూడా.

ప్రూనే.. అంటే ఎండిన ప్లమ్ పండ్లు. ఇవి తినడానికి తియ్యగా, రుచిగా ఉంటాయి. ప్రూన్స్‌లో ఫైబర్, విటమిన్ %ఎ%, విటమిన్ %కూ%, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి ప్రూనే అద్భుతంగా తోడ్పడుతుంది. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.

ప్రూనేలో కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి తోడ్పడతాయి. ప్రూనేలో ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.ప్రూనే తినడం వల్ల రక్తం వేగంగా పునరుత్పత్తి అవుతుంది. కొత్త రక్తం ఆక్సిజన్‌ను బాగా ప్రసరింపజేస్తుంది. రక్త ప్రసరణ పెరగడం అలసటను నివారిస్తుంది. శక్తిని పెంచుతుంది. ఖర్జూరా కంటే ప్రూనేలో కొంచెం ఎక్కువ ఇనుము ఉంటుంది.

ఈ ప్రూనే పండ్లు పండ్లు సహజ చక్కెరలతో సమృద్ధిగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కేలరీలను కలిగి ఉంటాయి. అవి విటమిన్ %ఖ%, విటమిన్ %దీ%6, నియాసిన్, రిబోఫ్లేవిన్ లకు కూడా మంచి మూలం. మీరు తీవ్రమైన అలసటతో బాధపడుతుంటే, ఈ పండ్లు తినటం వల్ల మీ అలసట కొద్ది సమయంలోనే మాయమవుతుంది. ఇంకా మలబద్ధకం, మూత్ర సంబంధిత వ్యాధులను కూడా దూరం చేస్తుంది.



## చియా సీడ్స్ ఆరోగ్యానికి మంచివని అతిగా తింటున్నారా..

చియా సీడ్స్ ఇప్పుడు సూపర్‌ఫుడ్ స్టార్‌లా మారాయి. సోషల్? మీడియాలో చూసి చియా సీడ్స్? తింటే ఆరోగ్యానికి మంచిదని, తమ అభిమాన నటులు సూచిస్తున్నారని చాలామంది చియా సీడ్స్? తినడం అవకాటు చేసుకుంటున్నారు. చియా పుడ్డింగ్, స్మూతీ బౌల్స్, ఓట్స్‌లో కలిపి అందరూ ఒమేగా-3, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం అంటూ సంబరపడిపోతున్నారు. చియాలో పోషకాలు ఉండేది నిజమే!

కానీ రోజూ 40-50 గ్రాములు (3-4 టేబుల్ స్పూన్లు) కంటే ఎక్కువ తింటే మీ శరీరం వాటిలోని పోషకాలను శోషించుకోలేదు. మోతాదుకు మించి చియా సీడ్స్ తింటే ఏం జరుగుతుందో తెలుసుకుందాం..

ఒక టేబుల్ స్పూన్ (12 గ్రా) చియా సీడ్స్‌లోనే 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఒకేసారి 50 గ్రాములు తింటే 20 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది. ఇది మన రోజువారీ శరీరానికి అవసరమైన (25-30 గ్రా) మోతాదుని దాటేస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఒక్కసారిగా వెళ్తే పొట్టలో గ్యాస్, ఉబ్బరం, తీవ్రమైన నొప్పి వస్తుంది. నీళ్లు తక్కువ తాగితే చియా సీడ్స్ పొట్టలో ఉన్న నీటిని పీల్చుకుని మలాన్ని గట్టిగా చేస్తాయి. తద్వార మలబద్ధక సమస్య పెరుగుతుంది. నీళ్లు ఎక్కువ తాగితే ఒక్కసారిగా ఫైబర్ ఎక్కువై విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది.

చియా సీడ్స్‌లో ఒమేగా-3, పొటాషియం ఎక్కువ. బ్లడ్ ప్రెషర్ మందులు వాడేవాళు ఎక్కువ తింటే పొటాషియం లెవెల్ ఒక్కసారిగా పెరిగి హైపర్‌కలీమియా వచ్చే రిస్క్ ఉంటుంది. ఒమేగా-3 ఎక్కువగా ఉండటంతో బ్లడ్ థిన్నర్స్ అయిన వార్ఫరిన్, ఆస్పిరిన్ వాడేవాళ్లకి బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది.

చియా సీడ్స్ నీళ్లు తాగకుండా పొడిగానే మింగితే 1:10 నిష్పత్తిలో ఉబ్బుతాయి. గొంతులో ఇరుక్కుని శ్వాస ఆడకపోవచ్చు. కొందరిలో చియా సీడ్స్ అలర్జీ ఉంటుంది. నోట్లో దురద, శరీరంపై ర్యాషెస్, శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది.

పెద్దలు రోజుకి 1-2 టేబుల్ స్పూన్లు (15-25 గ్రాములు) మాత్రమే తీసుకుంటే మంచిది. అంతకంటే ఎక్కువ కావాలంటే క్రమంగా పెంచాలి, తప్పకుండా 2-3 లీటర్ల నీళ్లు తాగాలి.

చియా సీడ్స్ మన ఆరోగ్యానికి మంచివే, కానీ 'ఎక్కువ మంచి కూడా చెడు' అన్న సూక్తి దీనికీ వర్తిస్తుంది. మోడరేషన్‌లో తింటే సూపర్‌ఫుడ్ అతిగా తింటే సైడ్ ఎఫెక్ట్స్ ఫుడ్!

## డిసెంబర్ 7న స్మృతి-పలాష్ వివాహం?

భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ వివాహం గురించి నెలకొన్న గందరగోళం ఇంకా వీడలేదు. గతంలో నవంబర్ 23న జరగాల్సిన వీరి వివాహం వాయిదా పడింది. అయితే ఇప్పుడు వీరి పెళ్లి డిసెంబర్ 7న జరగబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ ఊహాగానాల మధ్య పెళ్లి తేదీ గురించి వస్తున్న వార్తల్లో ఎంత నిజనిజాలను స్మృతి మంధాన సోదరుడు అందించారు.

నవంబర్ 23న జరగాల్సిన స్మృతి-పలాష్ వివాహం వాయిదా పడిన తరువాత, సోషల్ మీడియాలో కొత్త తేదీ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు, సెలబ్రిటీలు, జర్నలిస్టులు వీరి వివాహం డిసెంబర్ 7న జరగబోతోందని, ఈ వేడుకకు కేవలం కొంతమంది సన్నిహిత స్నేహితులు, బంధువులు మాత్రమే హాజరవుతారని పేర్కొంటూ పోస్టులు పెడుతున్నారు.

ఈ వార్త వైరల్ అవ్వడంతో అభిమానులు స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పలాష్‌ను విమర్శించిన వారు సిగ్గుపడతారంటూ కొందరు పోస్టులు చేశారు. పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ మొదటిసారిగా ఎయిర్‌పోర్టులో కనిపించడం కూడా ఈ వార్తలకు బలం చేకూర్చింది.

డిసెంబర్ 7 వివాహం వార్తలపై స్పందించిన స్మృతి మంధాన సోదరుడు, ఈ పుకార్లకు చెక్ పెట్టారు. స్మృతి సోదరుడు శ్రవణ్ మంధాన, మీడియాతో మాట్లాడుతూ.. "నాకు ఈ పుకార్ల గురించి తెలియదు. నాకు తెలిసినంతవరకు పెళ్లి ఇంకా వాయిదాలోనే ఉంది" అని స్పష్టం చేశారు. ఈ ప్రకటన ద్వారా డిసెంబర్ 7న వివాహం జరగబోతోందనే వార్తల్లో నిజం లేదని స్పష్టమైంది. కుటుంబం నుంచి కొత్త తేదీ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.నవంబర్ 23న జరగాల్సిన వివాహం, ఆ రోజున అనుకోని ఆరోగ్య సమస్యల కారణంగా వాయిదా పడింది. వివాహానికి ముందు హల్దీ, సంగీత్ వంటి వేడుకలను కుటుంబాలు, స్నేహితులు ఆనందంగా జరుపుకున్నారు. అయితే పెళ్లి రోజున స్మృతి తండ్రికి అనారోగ్యం తీవ్రం కావడంతో, వివాహం వాయిదా పడింది. ఆ తర్వాత పలాష్ ముచ్చల్ కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. దీంతో రెండు కుటుంబాలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాయి.

అయితే సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ ఎవరినో మోసం చేస్తున్నట్లు కొన్ని మెసేజ్‌ల స్క్రీన్ షాట్‌లు వైరల్ అయ్యాయి. అందుకే పెళ్లి ఆగిపోయిందని కొందరు ఆరోపించారు. కానీ ఈ వార్తలు అధికారికంగా ధృవీకరణ కాలేదు. రెండు కుటుంబాలు మాత్రం ఆరోగ్య కారణాలనే ప్రధానంగా ప్రస్తావించాయి.




## బీసీసీఐకి కొత్త తలనొప్పి.

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ సౌతాఫ్రికా పై తొలి వన్డేలో సెంచరీతో అదరగొట్టి ఫామ్‌లోకి వచ్చాడు. రెండో వన్డే కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, కోహ్లీ తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. డిసెంబర్ 24, 2025 నుంచి ప్రారంభం కానున్న దేశీయ క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో తాను పాల్గొనకూడదని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. వాస్తవానికి 16 ఏళ్ల తర్వాత కోహ్లీ ఈ టోర్నీలో ఆడుతాడని అంతకుముందు వార్తలు వచ్చాయి.విరాట్ కోహ్లీ దేశీయ క్రికెట్‌కు సంబంధించి తీసుకున్న వైఖరి ఇప్పుడు బీసీసీఐకి కొత్త సవాల్‌గా మారింది. ఒక ప్రముఖ నివేదిక ప్రకారం.. విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే మూడ్‌లో లేడు. సాధారణంగా అన్ని ఫార్మాట్‌ల జాతీయ ఆటగాళ్లు దేశీయ క్రికెట్‌లో ఆడటం తప్పనిసరి. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్లు దేశీయ క్రికెట్‌లో పాల్గొనాలని బీసీసీఐ కోరుకుంటోంది. వారి భాగస్వామ్యం యువ ఆటగాళ్లకు ప్రేరణగా నిలుస్తుందని బోర్డు భావిస్తోంది.అయితే, విరాట్ కోహ్లీ నిరాకరించడంతో ఈ టోర్నీలో పాల్గొనడం తప్పనిసరి అనే నిబంధనను బీసీసీఐ ఎలా అమలు చేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. విరాట్ కోహ్లీకి ప్రత్యేక మినహాయింపు ఇవ్వడానికి బీసీసీఐ ఇష్టపడటం లేదని ఎన్‌డిటివి నివేదిక ద్వారా తెలిసింది. జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో తన భాగస్వామ్యాన్ని ఖరారు చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. రోహిత్ ఆడుతున్నప్పుడు, కేవలం విరాట్ కోహ్లీ ఒక్కరికీ మాత్రమే ప్రత్యేక మినహాయింపు ఇవ్వడం ఇతర ఆటగాళ్లకు, బోర్డు నిబంధనలకు విరుద్ధమని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి.

"విషయం విజయ్ హజారే ట్రోఫీ గురించే. కోహ్లీ అస్సలు ఆడాలనుకోవడం లేదు. రోహిత్ కూడా ఆడుతున్నప్పుడు, ఒకే ఆటగాడికి మినహాయింపు ఎలా ఇవ్వగలం? అప్పుడు ఇతర ఆటగాళ్లకు మనం ఏమి చెప్పాలి? ఆ ఆటగాడు మీ అందరి కంటే భిన్నమైనవా?" అని ఒక అధికారి ప్రశ్నించినట్లు ఆ నివేదికలో ఉంది. విరాట్ కోహ్లీ చాలా సంవత్సరాలుగా దేశీయ వన్డే టోర్నమెంట్లకు దూరంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ చివరగా విజయ్ హజారే ట్రోఫీలో ఆడింది 16 సంవత్సరాల క్రితం 2010లో. 2008 నుంచి 2010 వరకు ఢిల్లీ తరపున విజయ్ హజారే ట్రోఫీలో 13 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ, 4 సెంచరీలతో సహా మొత్తం 819 పరుగులు చేశాడు. అయితే, గత సంవత్సరం మాత్రం కోహ్లీ రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరపున ఒక మ్యాచ్ ఆడి, టెస్ట్ క్రికెట్‌కు తన మద్దతును చూపించాడు. కానీ వన్డే ఫార్మాట్‌కు మాత్రం ఆయన దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..